ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 14 , 2024 | పేజీలు : 04

## 24 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత




వార్త 2 లో.

## మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలి



### అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం లో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయ్ సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాధక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి విద్యా సంస్థలు చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించిన, అనంతరం మాట్లాడుతూ నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన కల్పించి,మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అత్యంత కఠినంగా మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ విస్తరణ అధికారులతో తనిఖీ చేయించాలని, మారు మూల గ్రామాలు, బార్డర్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గంజాయి మొక్కలు కనిపిస్తే పోలీసు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని,అటవీ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ పి.శ్రావణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా రవాణా అధికారి రంగారావు, జిల్లా ఎక్సైజ్ శాఖ, వ్యవసాయ శాఖ సంబంధిత సెక్షన్ అధికారులు, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేయాలి

### 20వ తేదీన ఎవరూ మిస్ కావొద్దు
### కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** నులి పురుగుల నివారణ కోసం 119 సంవత్సరాల పిల్లలు, విధ్యార్థులందరికీ ఈ నెల 20వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. వంద శాతం ఈ కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ నెల 20న జరగనున్న జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఏర్పాట్లపై గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ నులి పురుగుల వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యలపై విధ్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. దీంతో విధ్యార్థులు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేందుకు ఆసక్తి చూపిస్తారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 119 వయస్సు గల చిన్నారులు , విధ్యార్థులు 3,42, 323 మంది ఉన్నారని పేర్కొన్నారు. ఇందుకు గాను 3,48,900 మాత్రలు జిల్లాకు చేరుకున్నాయని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, బిసి, ఎస్సీ హాస్టళ్లు, గురుకులాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. చిన్నారులు పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశుభ్రత పాటించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలందరికీ వేయించాలని సూచించారు. మాత్రల పంపిణీపై గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డిపివో రవీందర్, డిఐవో రవీందర్, డిఐవో సాజిదా హతహరి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో జువేరియా, డీఆర్డీవో శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బిసిడివో అనిల్ ప్రకాష్, డిఈవో జనార్ధన్‌రావు తదితరులున్నారు.

## పేద విద్యార్థులకు అండగా...



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పేద విధ్యార్థులకు అండగా నిలవాలనే ఆలోచనతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జూన్ 5వ తేదీన ఎమ్మెల్యే పుట్టిన రోజు సంధర్భంగా తన దగ్గరకు వచ్చే వారికి శాలువాలు , బొకేలు, కేకులు తీసుకురావద్దని సూచించారు. పేద పిల్లలకు అవసరమైన నోట్‌బుక్స్, పెన్నులు తీసుకురావాలని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యేకు వేలాది రూపాయల విలువ గల నోట్‌బుక్స్, పెన్నులు బహుకరించారు. దీంతో వాటిని పేద విధ్యార్థులకు అందజేయాలని సంకల్పించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం వాటన్నింటినీ జిల్లా కలెక్టర్ చాంబర్‌కు తీసుకొచ్చి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విధ్యార్థులకు విద్యా శాఖ అధికారులు నోటు బుక్స్, పెన్నులను అందించాలని సూచించారు. పాఠశాల్లో ప్రభుత్వం మెరుగైన వసతుల కల్పన, అత్యుత్తమ విద్యాబోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పాఠశాలలకు మహర్దశ లభిస్తున్నదని తెలిపారు. విధ్యార్థులు సౌకర్యాలను ఉపయోగించుకోవాలని కోరారు. అత్యుత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డిఈవో జనార్ధన్ రావు, నాయకులున్నారు.

## స్థలాలను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో రెవెన్యూ,పంచాయతీ,నీటిపారుదల,మున్సిపల్ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పట్టణ,గ్రామీణ ప్రాంతాల లోని ప్రభుత్వ స్థలాలు,చెరువు,శిఖం భూములను ఆక్రమిస్తే బాద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే అక్రమ లే అవుట్ లపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ,పంచాయతీ,మున్సిపల్ శాఖల అధికారులకు సూచించారు.నూతన లే అవుట్ అనుమతులకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నా.ఇప్పటికే పట్టణ,గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ స్థలాలు,చెరువు శిఖం భూముల ఆక్రమణలను గుర్తించడం జరిగిందని బాద్యులకు నోటీసులు జారీ చేయడం తో పాటు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలనీ ఆదేశించారు.వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ తహసీల్దార్ రాజు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం రసాభాస



నేలపై కూర్చుని నిరసన తెలిపిన ఎంపిటిసిలు

**ప్రజాపక్షం/చిగురుమామిడి :** చిగురుమామిడి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి కొత్త వినీత శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మొదటగా వ్యవసాయశాఖపై సంబంధిత వ్యవసాయ అధికారి రంజిత్‌రెడ్డి 202425 సంవత్సరానికి సంబంధించిన పచ్చి రొట్ట, జీలుగు విత్తనాలు రైతులకు రాయితీపై అందించడం జరిగిందని, వానాకాలంలో పంటలకు సంబంధించిన జాగ్రత్తలను రైతులకు అవగాహన కల్పించామని తెలుపగా ముదిమాణిక్యం ఎంపిటిసి ఏలేటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అధికారి రైతులకు చేయాల్సిన పనులు చేయాలని, పోలీసు బందోబస్తుల మధ్య జీలుగు , పత్తి విత్తనాలు పంపిణీ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. అలాగే కరెంటు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్థంబాలు వేయటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ముల్కనూరు ఎంపిటిసి పెసరి రాధ పేర్కొన్నారు. అనంతరం రోడ్డు భవనాల శాఖ సమీక్ష జరుగుతున్న సమయంలో ఇందుర్తి ఎంపిటిసి అందె స్వప్న సుందరగిరి నుంచి ఇందుర్తి వరకు జరుగుతున్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణితో పనులు చేపడుతున్నాడని మండల సర్వసభ్య సమావేశంలో కుర్చీపై నుంచి లేచి నేలపై కూర్చుని నిరసన తెలిపారు. మిగతా ఎంపిటిసిలు ఇందుర్తి ఎంపిటిసికి అండగా నిలిచి నిరసన తెలిపారు. ఈ విషయమై సంబంధిత కాంట్రాక్టర్‌కు ఎంపిడివో ఫోన్ ద్వారా సమస్యను తెలిపారు. గుత్తేదారు ఫోన్ కట్ చేయడంతో ఈ విషయంపై కలెక్టర్‌కు సమాచారం ఇవ్వడం జరుగుతుందని ఎంపిడివో తెలిపారు. అనంతరం జడ్పిటిసి గీకురు రవీందర్, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ప్రజల సమస్యల పరిష్కారంలో పాలుపంచుకున్న ప్రజాప్రతినిధులకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల ద్వారా ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు ప్రజా సంక్షేమాన్ని మెరుగుపరచాలని మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై , అధికారులపై ఉందని పేర్కొన్నారు. గతంలో ప్రజా సమస్యలపై ప్రజా ప్రతినిధులు ఒకరికొకరు హాట్ హాట్‌గా మాట్లాడుకునే సంధర్భాలు ఉండేవని, మండల సభ ముగియగానే యధావిధంగా ఫ్రెండ్లీలాగా అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి ఉండేదని జడ్పిటిసి రవీందర్ గత తీపి గుర్తులను సభ ముందు ఉంచారు. ఐదేళ్లు పదవిలో ఉండి అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి మండలాన్ని ప్రగతి పథంలో నడిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పదవ తరగతిలో టాపర్‌గా నిలిచిన దాసరి సిరి వైష్ణవ్య మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో విద్యను అభ్యసిస్తూ పదవి తరగతి పరీక్షల్లో మండల్ టాపర్‌గా నిలిచినందుకు మండల సర్వసభ్య సమావేశ మందిరంలో జడ్పిటిసి ఎంపిపి మండల టాపర్‌ను ఘనంగా సత్కరించి దీవించారు. ముమ్ముందు ఇదే ఒరవడిని కొనసాగించాలని సూచించారు. అలాగే మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్‌కు శాలువా కప్పి సత్కరించారు.

## ‘బండి’కి బిజెపి శ్రేణుల సన్మానం



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్‌ను గురువారం ఢిల్లీలోని ఆయనను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డితో పాటు బిజెపి శ్రేణులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బండి సంజయ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఒకే భూమిని ఇద్దరు వ్యక్తులకు అమ్మిన రమేష్‌పై కేసు నమోదు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడారు. సిరిసిల్ల అంబేద్కర్ నగర్ కు చెందిన సిరిగిరి రమేష్ అనే వ్యక్తి గత 20 సంవత్సరాల క్రితం తిప్పాపూర్ శివారులోని సర్వే నంబర్ 138, 139, 141, 142 లో గల 200 గజాల భూమిని లెంకల రాజు s/o ఎల్లయ్య r/o శభాష్ పల్లి అనే వ్యక్తికి అమ్మి నాలుగు లక్షల రూపాయలు తీసుకుని , లెంకల రాజు కి భూమిని రిజిస్ట్రేషన్ చేసి సరిహద్దులు సరిగా చూపెట్టకుండా ఇబ్బందులకు గురిచేసి , మరల అదే భూమిని లెంకల రాజు వద్ద నుండి సంద వేణి ఎల్లవ్వకు 2021 సంవత్సరం నవంబర్ నెలలో మళ్లీ గిఫ్ట్ డీడ్ కింద రిజిస్ట్రేషన్ చేయించి మళ్లీ ఆమెను బెదిరించి పై భూమిని తక్కువకు అమ్మినాను అని చెప్పి రమేష్ ఎల్లవ్వ వద్ద నుండి మళ్లీ లక్ష రూపాయలు తీసుకున్నాడు. సరైన హద్దులు చూపించకుండా మోసం చేయగా సందవేణి ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి సిరిగిరి రమేష్ ను ఈరోజు అరెస్టు చేసి 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించడం జరిగింది.

## 96 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలం లో పౌర సరఫరాల శాఖ టాస్క్ ఫోర్స్ బృందం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో 96 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం నిల్వలు పట్టుకోవడం జరిగిందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ సుల్తానాబాద్ మండలంలోని గట్టెపల్లి రేషన్ దుకాణాలను, ఐతరాజ్ పల్లి ఓపెన్ ఎరియా నందు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామంలోని రేషన్ షాపు తనిఖీచేసినపుడు 52.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఎక్కువగా రేషన్ షాప్ నిల్వలలో గుర్తించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి వద్ద ఓపెన్ ఏరియాలో 43.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం గుర్తించామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందనీ, ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోబడ తాయని డిసిఎస్ఓ హెచ్చరించారు. ఈ తనిఖీలలో పలువురు అధికారులు పాలుగోన్నారు.

## 24 అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలో గల అలుగునూరు , రేణికుంటల వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 24 ట్రాక్టర్లను పట్టుకుని వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లకు తరలించామని కరీంనగర్ రూరల్ ఏసిపి వెంకటరమణ తెలిపారు. అక్రమ తరలింపుకు బాధ్యులైన డ్రైవర్లు, ట్రాక్టర్ల యజమానులైన తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి పోలీస్ స్టేషన్ పరిధిలోని రేణికుంట గ్రామానికి చెందిన గోనెల సంపత్, బొంగోని రాజు, ఇరుగదిండ్ల సమ్మరాజు, ఇరుగదిండ్ల సారయ్య, బోయిని అనిల్ రాజు, పల్లపు ఎల్లయ్య, కొత్తపల్లికి చెందిన మార్క అభిషేక్, ఎల్కతుర్తి జితేందర్, నోముల వెంకటస్వామిలు కాగా మానకొండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలైన వేగురపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని గాజుల రాజేశ్వరి, డ్రైవర్ సుంక అజయ్, ఎత్తవేణి శ్రీనివాస్, రాపాక రాజ్ కుమార్, ముంజ రమేష్, కీర్తి సంపత్, కొమిరె ప్రణయ్ వంశీ, చింతకాయల అనిల్, మామిడి అంజయ్య, కనుకుంట్ల రాజు, అడ్డు వెంకటేష్, చింతకాయల రాజశేఖర్, లింగాపూర్ గ్రామానికి చెందిన హరితేజ, దాడి ఎల్లయ్య, ఆవుల గణేస్, శ్రీనివాస్ నగర్‌కు చెందిన దురుముట్ల అనిల్, ఆనవేని కుమార్, లక్ష్మిపూర్‌కు చెందిన చుక్క రమేస్, కల్వ రవిలు, విలాసాగర్‌కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న మొహమ్మద్ అజీమ్, సదాశివపల్లికి చెందిన కౌటం రమేష్, మానకొండూర్‌కు చెందిన నెల్లి రాజశేఖర్, వెల్ది గ్రామానికి చెందిన రుద్రవరం జంపయ్యలపై మొత్తం 34 మందిపై ఐపిసి సెక్షన్ 379, 21(4) మైన్స్ అండ్ మినరల్స్ ఆక్ట్‌తో మరిన్ని సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని రూరల్ ఏసిపి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జిల్లాలో కాంగ్రెస్ పార్టీని ఒంటి చేత్తో నడిపిన నేత ప్రేమ్ సాగర్



**ప్రజాపక్షం/నస్పూర్ :** కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో మంచిర్యాల జిల్లాలో పార్టీని ఒంటి చేత నడిపించి విజయ పథంలోకి తీసుకొచ్చిన నేత ఎంఎల్ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అని 22వ వార్డు ఇన్చార్జ్ పడాల సంజీవ్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రేమ్ సాగర్ రావు జిల్లా అభివృద్ధి మీద ఆసక్తి కలిగిన నేత అని, అన్ని రకాలుగా మంత్రి పదవికి అర్హులైన వారికి పదవి రావాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు సిసిసి అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన గెలుపుతో పాటు కాంగ్రెస్ పార్టీ ఇతర ఎంఎల్ఎల గెలుపు కోసం కృషి చేశారని అన్నారు. ఇంద్రవెల్లి సభను సైతం జయప్రదం చేశారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఈ సభ ఎంతగానో దోహదం చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన ప్రేమ్ సాగర్ రావు కు మంత్రి పదవి దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్ గౌడ్, తప్పు శ్రీనివాస్, కోసారి శ్రీనివాస్, కురిమిళ్ళ పోషం, వెంకటేశ్వర్లు, చంద్రం, రాజు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ఇంగ్లీష్ నోట్స్ ఉచిత పంపిణీ



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పిజి కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న ధనపురి సాగర్ తయారు చేసిన డిగ్రీ 4వ సెమిస్టర్ నోట్స్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలో 4వ సెమిస్టర్ చదువుతున్న విధ్యార్థులకు ఈ నోట్స్ ఉపయోగపడుతుందని, సులభంగా అర్థం చేసుకుని పరీక్షలలో ఉత్తమ మార్కులు పొందుటకు దోహదం చేస్తుందని తెలిపారు. అనంతరం ధనపురి సాగర్ మాట్లాడుతూ తాను తయారుచేసిన ఈ నోట్స్‌ను ఉచితంగా అందజేయడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. దూరప్రాంత విధ్యార్థులు ఈ నోట్స్‌ను ఉచితంగా పొందాలంటే 8885549467 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా కోరితే వారికి పిడిఎఫ్ రూపంలో పంపించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బి.రామేశ్వర్‌రావు , కళాశాల వివిధ విభాగ అధిపతులు డాక్టర్ అలీఖాన్, సిహెచ్ మోహన్, డాక్టర్. గోపికృష్ణ, డాక్టర్ కిరణ్, పిసి సౌజన్య పాల్గొన్నారు.

## సాదాసీదాగా బండి సంజయ్ ‘హోం’ బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ గురువారం ఢిల్లీలోని నార్త్‌బ్లాక్‌లో సాదాసీదాగా బాధ్యతలు స్వీకరించారు. సరిగ్గా 11 గంటలకు ఆయన బాధ్యతలపై సంతకం చేశారు. పదవీ బాధ్యతల కార్యక్రమానికి జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ హాజరై వేద మంత్రోచ్చరణలతో బండి సంజయ్‌కు ఆశీస్సులు అందించారు. సహచర మంత్రి నిత్యానంద రాయ్ బండి సంజయ్‌కు పూలబొకే అందించి అభినందనలు తెలిపారు. భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండా అత్యంత నిరాడబంరంగా హోంశాఖ సహాయ బాధ్యతులు తీసుకున్నారు. అంతకుముందు తన అధికారిక నివాసంలో తెలంగాణ నుంచి భారీగా తరలివచ్చిన బిజెపి నాయకులు, కార్యకర్తలు బండి సంజయ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి పూలబొకేలు, శాలువాలతో సత్కరించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు, సాధారణ ప్రజల రాకతో బండి సంజయ్ నివాసం కోలాహలంగా మారింది.

## మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఇంటింటా సర్వే



**ప్రజాపక్షం/ఇచ్చోడ :** మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఇంటింటి సర్వే ప్రారంభమైంది. గురువారం మండలంలోని కోకస్‌మన్నూర్ గ్రామంలో ఎంపీడీవో కొండ లక్ష్మ ణ్ ఆధ్వర్యంలో అధికారులు ఇం టింటికి వెళ్లారు. మీ కుటుంబంలో ఎంత మంది ఉన్నారు..? మీ ఇంటికి నల్లా కనెక్షన్ ఉందా...? మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయి..? ఎన్ని రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుంది...? శుద్ధమైన నీరు అందుతుందా..? నీళ్లు సరిపోతున్నాయా..? అంటూ వివరాలను సేకరించారు. సర్వే చేస్తున్న అధికారులు ఇంటి యజమానితో మాట్లాడుతూ పోటోలు తీస్తూ వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామా ల్లో తాగునీటి సమస్య లు తలెత్తకుండా ఉండటానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ తాగు నీటి సర్వేను ముమ్మరంగా చేపట్టడం జరిగిందన్నారు.

# ప్రైవేట్ విద్యా వ్యాపారం

**ప్రజాపక్షం/ముధోల్:** ప్రైవేట్ పాఠశాలల విద్యా వ్యాపారం పిల్లల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో సైతం కొందరు విద్యను వ్యాపారంగా చేసుకుని మూడు పువ్వులు ఆరు కాయలుగా లాభర్జన చేసుకుంటున్నారు. విద్యలేని వాడు వింత పశువుతో సమానం అనే నడవకిలో నడుస్తున్న విద్య ప్రమాణాలు ఏ మేరకున్నాయో గమనించాల్సిన బాధ్యత పిల్లల తల్లిదండ్రులదే. ఇది పరిగనించని తల్లిదండ్రులు తమకు తెలిసిన వారికొరకొ ఇంటింటా తిరిగి ప్రచారం చేసే వారి కొరకొ వారి బడిలో చేర్పించి పిల్లల ఉజ్వల భవిష్యత్తును కాలరాయొద్దు. ఎంతో పోటీ ఉన్న నేటి ప్రపంచంలో తమ విద్యార్థులను మానసికంగా,సాంకేతికంగా పటిష్టంగా తయా రు చేసే బాధ్యతలు తీసుకోవాల్సిన పాఠశాలల యాజమాన్యాలు ఎటు కానీ అయోమయ పరిస్థితులతో నడిపి పిల్లల జీవితాలతో చెలగాటమాడుతున్నారు.ప్రాథమిక విద్యను సైతం పరిపూర్ణంగా నేర్పే స్థితిలో లేని పాఠశాలలు కనీస పరిజ్ఞానం లేని అధ్యాపకులతో ఉన్నతవిద్యను అందిస్తూ విద్యార్థుల వెనుకబాటుకు కారకులవుతున్నారు. సాంకేతికంగా విద్యార్థుల ఎదుగుదలకు పనికిరాని పాఠశాలలకు మానసికంగా ఎదగడానికైనా ఆడుకోవడానికి కావాల్సిన విశాల ప్రాంగణాలు లేవు.పాఠశాలల్లో విద్యార్థులకు పాఠాలు నేర్పుతున్న గురువులు మనస్సాక్షిగా వారు చేస్తోంది న్యాయమా అని అంతఃర్మతనం చేసుకోవాలి. విద్యే వ్యాపారం చేస్తున్న ప్రయివేట్ పాఠశాలలను నిరంతరం పర్యవేక్షించి పాఠశాలలకు కావాల్సిన కనీస సౌకర్యాల వెసులుబాటు కల్పించలేని పాఠశాలల అనుమతులను రద్దు చేస్తామనే కఠిన నిర్ణయాలతో ముందుకెళ్తే విద్యార్థుల జీవితం వ్యర్థం కాకపోవడమే కాకుండా మరో పక్క ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని పోషకుల అభిప్రాయం.సంపాదనే కాకుండా తమ దగ్గర విద్యసభ్యసిస్తున్న విద్యార్థులు ఎలాంటి ఒడిదుడుకులనైనా సరే ఎదుర్కునే విధంగా విద్యార్థులను పాఠశాలలు తయారు చేస్తే పిల్లల తల్లి దండ్రులకు దానికంటే ఎక్కువ కావాల్సింది ఏది ఉండదని పెద్దని మంచిమాటా.

వేసవికాలపు సెలవులు ముగించుకుని పాఠశాలలు తిరిగి పునఃప్రారంభమైన నేటి విద్యా సంవత్సరం ఎలా ఉండనుందో.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన డ్రగ్ ఇన్స్పెక్టర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన డ్రగ్ ఇన్స్పెక్టర్ నియామకాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లాకు డ్రగ్ ఇన్స్పెక్టర్ గా నియమితులైన పి. శ్రావణ్ కుమార్ గురువారం బాధ్యతలు తీసుకొని సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిశారు.

## మిషన్ భగీరథ మొబైల్ యాప్ సర్వే

**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామాల్లో మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఇంటింటా మిషన్ భగీరథ నీటి సరఫరాపై గ్రామ ప్ర జల అభిప్రాయాలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ తెలుసుకుంటూ సర్వే నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని కేషనపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఇంటింటా డిఎల్పిఓ శంకరయ్య , ఎంపీడీవో లలిత తో కలిసి మొబైల్ యాప్ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఆయన సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ బైరి వేణు మాధవ్, గ్రామ కార్యదర్శి ప్రేమలత తోపాటు తదితరులు ఉన్నారు.

## అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామంలో గల చౌక ధరల దుకాణం నెం.361 40 25 డీలర్ పూసాల శంకరయ్య చౌక ధరల దుకాణంలో నిత్యావసర వస్తువులు చౌక ధరల బియ్యం (105) బస్తాలు అనగా( 52) క్వింటాళ్ల( 50 )కిలోల వ్యత్యాసం వున్నందున. ఇట్టి చౌక ధరల దుకాణంను సీజ్ చేయడం జరిగిందని సుల్తానాబాద్ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్నటువంటి రేషన్ బియ్యం అందజేయడంలో అవకతవకలు జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## రికార్డులు పరిశీలించిన ఆర్డీఓ



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండల తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను గురువారం మంథని ఆర్డీఓ వి.హనుమనాయక్ పరిశీలించారు. ధరణి ఫోర్టర్ లో ఎన్ని సమస్యలు పెండింగ్ ఉన్నాయి..! వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రామగిరి తహసీల్దార్ బోర్కారి రామచంద్రరావు, సీనియర్ సహాయకులు పోనగంటి సంపత్, ఆర్.ఐలు పొట్ట రాజబాబు, ఆర్.నిహారిక,జూనియర్ సహాయకులు ఏ.రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## సింగరేణిలో ఇంటి రుణంపై వడ్డీ చెల్లింపు ఆంక్షలు ఎత్తివేత

సర్క్యులర్ జారీ చేసిన యాజమాన్యం

ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య వెల్లడి

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి లో కార్మికుల ఇంటి రుణంపై వడ్డీ చెల్లింపులో గతంలో ఉన్న ఆంక్షలను ఎత్తివేసేందుకు యాజమాన్యం అంగీకరిస్తూ సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి కార్మికులు గతంలో బ్యాంకుల నుంచి ఇంటి నిర్మాణం లేదా ఇల్లు కొనుగోలు చేసి రుణం తీసుకుంటే ఒక సంవత్సరం లోపు వారికి మాత్రమే వడ్డీ చెల్లించారని, దీని వల్ల చాలా మంది కార్మికులు సంవత్సరం దాటిన వారికి యాజమాన్యం వడ్డీ చెల్లించలేదని ఆయన తెలిపారు. అదేవిధంగా 8.33 శాతం కంటే తక్కువ వడ్డీకి బ్యాంకు ఋణం తీసుకున్న వారికి 6 లేదా 7 శాతం చెల్లించారని ఆయన తెలిపారు. ఈ సమస్యను ఎఐటియుసి గుర్తింపు సంఘం సింగరేణి డైరెక్టర్ ఫా, ఫైనాన్స్ జి.ఎం దృష్టికి తీసుకెళ్లి విన్నవించడం వల్ల గత సర్క్యులర్ ను మార్చి ఇల్లు కట్టుకున్న లేదా కొనుగోలు చేసిన తరువాత ఎప్పుడైనా బ్యాంకు రుణం తీసుకుంటే వారికి కూడా వడ్డీ చెల్లించేందుకు, తక్కువ వడ్డీకి రుణాలు తీసుకున్న వారికి కూడా 8.33 శాతం చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరిస్తూ సర్క్యులర్ జారీ చేసిందని ఆయన తెలిపారు. ఇంటి రుణం తీసుకున్న కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా బోధన



**ప్రజాపక్షం /రామగిరి:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని దీనిని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కళాజాత ప్రదర్శన ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. రామగిరి మండలం రామయ్యపల్లి కమాన్పూర్ మండలం పేరపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులచె బడి బాట ప్రతి విద్యార్థి తల్లి తండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన మధ్యాహ్నం భోజనం లాంటి అన్ని సౌకర్యములు కల్పించడం జరుగుతుందని కనుక అందరు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోన్నే చదువుకునేలా ప్రతి తల్లి తండ్రి చొరవ తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. యువత పెడుతూవ పట్టకుండా మంచి మార్గంలో నడవాలని నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో అనారోగ్యాలతో చాలా మంది యువత మరణాలపాలవుతున్నారని తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది అలాగే వడదెబ్బ తగలకుండ తగు జగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వి వరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి పి ఆర్ ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు కోండ్ర వెంకన్న గౌడ్, ఇల్లందుల మల్లేష్ గౌడ్, జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, కట్కూరి శ్రీవల్లి, జిన్న రమా తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రిద్ చేసుకోవాలి

పెద్దపల్లి ఎసిపి జి కృష్ణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ఈనెల17 న జరగబోయే బక్రీద్ పండుగను సామరస్యంగా జరుపుకోవాలని పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన పీస్ మీటింగ్ పలు మతాల పెద్దమనుషులతో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెద్దపల్లి పట్టణంలో ఎలాంటి మత పరమైన అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా చూసుకుంటున్న మత పెద్దలను, అదే విధంగా కొనసాగిస్తూ శాంతి విఘాతంకు పాల్పడకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపెల్లి సీఐ, ఆర్.కృష్ణ, ఎస్ఐ, బి.మల్లేష్ మత పెద్దలు పాల్గొనడం జరిగింది.

## కనకాపూర్‌లో బడి-బాట



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో కనకాపూర్ గ్రామంలో ప్రధానోపాధ్యాయులు రమేష్,అంగన్వాడీ సిబ్బంది గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ ఐదు సంవత్సరాలలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నాణ్యమైన విద్య అందించడం జరుగుతుంది అలాగే విద్యార్థులనకు నోటుబుక్కులు, యూనిఫామ్ రెండు జతలు అందజేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని మౌలీక వసతులు కల్పించడం జరుగుతుందని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు బోధిస్తున్నారని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ పంచాయతీ సెక్రెటరీ సుప్రియ,అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టర్స్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ముధోల్:** జూన్ 25న జరిగే అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి 74వ వార్షికోత్సవాని పురస్కరించుకుని నాక్షన్ నగర్ వద్ద పోస్టర్ల అవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి ముధోల్ నియోజకవర్గం ఇన్చార్జి వాగ్మారే అమూల్ వార్షికోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ.ఐ.ఎస్.బి 1951లో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఏర్పడి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకై కుల, మత,ప్రాంతాలకు అతీతంగా సోషలిజం సాధనకై నేతాజీ కలలు కన్నా భారత దేశ పునర్నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా ఉద్యమిస్తుందని ఆయన అన్నారు.రాష్ట కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వ విద్యా సంస్థల యూనివర్సిటీల పరిరక్షణకై విద్య కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా గత 73 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుందని ఆయన కొనియాడారు.రాష్ట్రవ్యాప్తంగా 74వ వార్షికోత్సవాలను ఏ.ఐ.ఎస్.బి శ్రేణులు ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గం అమోల్, చింటూ,దిలీప్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు పాటుపడాలి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** గ్రామ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆశలతో అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో వైకుంఠధామం,సెగ్రెషన్ షెడ్,పల్లె ప్రగతి వనం,నర్సరీ,రోడ్స్, ప్రభుత్వ పాఠశాల, ప్లాస్టిక్ టైల్స్, తో పాటు గ్రామపంచాయతీ రికార్డ్స్ ను జిల్లా పంచాయతీ అధికారి ఆశలత తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఫయాజ్ హాలి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సిరికొండ అంజలి. కరోబార్ ఆసరిరమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆశాకార్యకర్తలకు ప్రవేశపెట్టిన పరీక్ష విధానం రద్దు చేయాలి

## కలెక్టరేట్ ఎదుట ధర్నా




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఆశాకార్యకర్తలకు కొత్తగా ప్రవేశపెట్టిన నూతన పరీక్ష విధానం రద్దు చేయాలని, కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని, బిసిజి సర్వే నిలుపుదల చేయాలని పలు డిమాండ్లతో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా శాఖ ఆద్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్బంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పరీక్ష పెట్టాలని ప్రయత్నం చేస్తే ఆశ కార్యకర్తలు తిరగబడి ఆ ప్రయత్నాన్ని రద్దు చేశారన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఆశ కార్యకర్తలకు ప్రవేశ పరీక్ష పెట్టాలని ప్రయత్నించడం సరికాదన్నారు. దీంతో పాటు రాష్ట్రంలో ఎక్కడా లేని జిల్లాలో ప్రయోగాత్మకంగా బిసిసి సర్వే పేరుతో కొత్త సంస్కరణ తీసుకురావడం జరుగుతోందన్నారు. ఉన్న పనులు చేయడానికి సమయం శక్తి సరిపోవడం లేదన్నారు. కొత్త కొత్త సంస్కరణలు రాష్ట్ర హెల్త్ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఎగ్జామ్ విధానాన్ని, బిసిజి సర్వే విధానాన్ని అమలు చేయాలని ఆశా కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఆశా కార్యకర్తలు గత 19 సంవత్సరాలుగా గ్రామాల్లో, బస్తీల్లో బిపి, షుగర్, థైరాయిడ్, మాతా శిశు సంరక్షణ , కరోనా వంటి విపత్కర అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ప్రజలకు ముందుండి పనిచేస్తున్నారన్నారు. నేషనల్ హెల్త్ ఆర్గనైజేషన్ వీరిని హెల్త్ గోబల్ లీడర్‌గా గుర్తించారన్నారు. అలాంటి కార్యకర్తలకు మళ్లీ నూతన ప్రవేశ పరీక్ష విధానాన్ని తీసుకురావడం శోచనీయమన్నారు. కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయం చేస్తామని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని వెంటనే నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత, జిల్లా అధ్యక్షురాలు రంగావేని శారద, ఉపాధ్యక్షులు సత్యలక్ష్మి, రజియా, వెంకటలక్ష్మి, సరిత, శంకరమ్మ, శోభ, జయలక్ష్మి, పరిమిత, జిల్లా సహాయ కార్యదర్శి పద్మ, శ్యామల, పద్మ, సదాలక్ష్మి, లక్ష్మి, కవిత, పుష్ప పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిమానం ఎప్పుడు!!

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ పునర్నిమానం ఎప్పుడు అవుతుందని మండలంలో చర్చనీయంశంగా మారింది.సోషల్ మీడియాలో పలు వార్త కథనాలు నేటిజన్లు ఆలయనిర్మాణంపై రాయడంపై ఎల్లారెడ్డిపేట మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.అసలు ఎందుకు రాజకీయం చేస్తున్నారని కొందరు.కాంట్రిబ్యూషన్ డబ్బులతో గతప్రభుత్వం ముప్పై లక్షలతో పాటుగా మరిన్ని చందాలు పోగుచేసి నిర్మిద్దామని అంటున్నారు కాని పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కన్నే ఉన్నట్టుంది అన్ని ప్రజలు సందేహ పడుతున్నారు.గత కొంతకాలంగా పార్టీలకతీతంగా పని చేద్దామని అనడమే కాని పనులు మాత్రం నత్తనడకనే సాగుతున్నట్లుగా సమాచారం,ఏది ఏమైనా ఆబాలగోపాలుని కృపకటాక్షాలతో నిర్మాణం ముందుకు సాగాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

# వర్షాకాలంలో ముందస్తు చర్యలు తీసుకోవాలి

## డిఎల్‌పిఒ శంకరయ్య

**ప్రజాపక్షం/ముత్తారం :** వర్షాకాలం ప్రారంభం కానున నేపథ్యంలో ముందస్తు చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలని డిఎల్పిఓ శంకరయ్య గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ లలితతో కలిసి డిఎల్పిఓ శంకరయ్య గ్రామ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా తగు చర్యలు తీసుకోవాలని,ముఖ్యంగా సైడ్ డ్రైన్లలో పూడికను తొలగించాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సూచించారు. అంతేగాకుండా మంచినీటి ట్యాంకులను శుభ్ర పరిచి, క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. .

# పద్మ నాయక వెలుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ముత్తారు :** మండలంలోని ఓడేడు గ్రామంలో పద్మనాయక వెలుమ సంఘం నూతన కమిటీ ఎన్నికను గురువారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెలుమా సంఘం అధ్యక్షుడిగా తీగల రాజేశ్వర్ రావు,ఉపాధ్యక్షుడిగా బిక్కినేని సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా అల్లాడి యాదగిరి రావు, సంయుక్త కార్యదర్శిగా అల్లాడి హరీష్ రావు, కోశాధికారిగా అల్లాడి రామారావు ను సంఘం సభ్యులు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమపై నమ్మకంతో సంఘం బాధ్యతలను ఇచ్చిన ప్రతి ఒక వెలమ సంఘం సభ్యునికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామని వారు తెలిపారు.

# అట్టహాసంగా హాస్టల్‌డే వేడుకలు

**ప్రజాపక్షం/రామగిరి :** మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలోని రెండు హాస్టల్స్ లో బుధవారం అర్ధరాత్రి హాస్టల్ డే వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. బాలుర, బాలికల వసతిగృహాల్లో కళాశాల ప్రిన్సి పల్ చెరుకు శ్రీధర్రెడ్డి ముఖ్యఅతిధిగా హజరై కేక్ లు కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. హస్టల్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేకమైన వంటకాలు, స్వీట్లు. ఐస్క్రీమ్ అందించారు. మరో రెండు రోజుల్లో కళాశాలను వదిలి వెళుతున్న ఫైనలియర్ విద్యార్థులు ఉత్సాహంగా ఇట్టి వేడుకల్లో పాల్గొన్నారు.

# ఆసంఘటిత కార్మికులు సంఘటితం కావాలి

## కార్మికులందరూ లేబర్ కార్డు తీసుకోవాలి

## పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అసంఘటిత కార్మికులందరూ సంఘటితం కావాలని,గ్రామ కమిటీల ద్వారానే సంఘం బలోపేతం జరుగుతుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి అన్నారు. ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం సమావేశం గురువారం మండల అధ్యక్షుడు గూడెల్లి ఏసుదాసు, ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి, ఎలిగేడు ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, తాజా మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు ఆహ్వానించి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా... స్వామి మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు అందరూ సంఘటితంగా పోరాడితే రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు జరుగుతాయని అన్నారు. కార్మికులందరూ లేబర్ కార్డు తీసుకొని సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలన్నారు. ఎంపీపీ స్రవంతి మోహన్ రావు మాట్లాడుతూ... గ్రామంలోని కార్మికులకు తన సొంత ఖర్చులతో లేబర్ కార్డులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. తాజా మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు ఏ సమస్య వచ్చిన తమను సంప్రదిస్తే సాధ్యమైనంతవరకు తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తద్వారా నూతన గ్రామ కమిటీని చిలువేరు స్వామి ప్రకటించారు. అధ్యక్షులు రాయపాక ఉపేందర్,ఉపాధ్యక్షులు గోస్కె లచ్చయ్య, ప్రచార కార్యదర్శిగా జాతరగొండ అశోక్, కోశాధికారిగా నరేందర్, ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాయపాక శీను, కుక్క మల్లేష్ పెద్దపల్లి మండల అధ్యక్షుడు, మిట్టపల్లి సతీష్ ఎలిగేడు మండల కోశాధికారి శివపల్లి శ్రీహరి, కార్మికులు పాల్గొన్నారు.

# బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంజయ్



**ప్రజాపక్షం/శంకరపట్నం :** బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన జక్కని సంజయ్ కుమార్‌ను నియమిస్తూ రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బిసి భవన్‌లో రాష్ట్రస్థాయి కోర్ కమిటీ సమావేశంలోనే నియామకపు పత్రాన్ని సంజయ్‌కు అందజేశారు. గత పది సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలతో భాగస్వామ్యమై బిసి ఉద్యమాలు చేస్తున్న జక్కని సంజయ్‌ను ఆర్.కృష్ణయ్య ప్రశంసించారు. ఇక ముందు బిసి హక్కుల కోసం పోరాటాలను ముందుకు నడపాలని సూచించారు. ఈ సంధర్బంగా సంజయ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిసి సంక్షేమ సంఘం జాతీయ కో ఆర్డినేటర్ డా.అరుణ్ కుమార్, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జాతీయ కన్వీనర్, రాష్ట్ర అధ్యక్షులతో పాటు బిసి ఫ్రంట్ చైర్మన్ గొరిగె మల్లేష్ యాదవ్, బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్, బిసి విధ్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిలపల్లి ఆంజనేయులు, వేముల రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంద గోపాల్, కేంద్ర కార్యాలయ ఇంచార్జి బాలయ్య తదితరులున్నారు.

# ఆశాల సమస్యలను పరిష్కారం చేయాలని ఏఓకి వినతి

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కి ఆశాల సమస్యలను పరిష్కారం చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు.ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్ లు పొందరు. రిజిస్టర్ రాయడం సర్వేలు చేయడం,ఆన్లైన్ పని చేయడం, బిపి. షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందిస్తున్నారు. తగిన జాగ్రత్తలు ఎప్పటతికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు. వీటీతోపాటు గర్భిణి, బాలింతలు, చిన్న పిల్లలు, ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంతించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డులను కూడా ప్రకటించింది. అన్ని పనులను నిర్వహిస్తూ. ఇంత సీనియారిటీ ఉన్న ఆశ వర్కర్లకు కొత్తగా ఎగ్జామ్స్ నిర్వహించి కొత్తగా ఆశాల జ్ఞాపకశక్తిని మళ్ళీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదు. కావున వెంటనే పరీక్షల నిర్వహణ ఆలోచనను వెంటనే విరామించుకోవాలి. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కారం చెయ్యాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు గంగామణి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుజాత,అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య..




**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని పేద,మద్య ఉన్నత వర్గాల తారతమ్యం లేకుండా అందరికి సమానత్వంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు పని చేస్తాయని ప్రజాప్రతినిధులు,ప్రధానోపాద్యాయులు అన్నారు.భుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,సీపిఎస్ పాఠశాలలోను ఉచితంగా యునిఫారం,నోట్‌బుక్స్,పాఠ్యంశాల పుస్తకాలు అందించారు.ఆహ్లాదకరమైన వాతవరణం,గ్రంథాలయం,అధునాతన లెబోరెటరీ,మైదానం,మద్యహ్నాభోజన సౌకర్యం కలిగి ఉందని అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపారు.మోడల్ పాఠశాలను తలపించేలా ఎల్లారెడ్డిపేటలో ఉన్నత పాఠశాలను నిర్మించుకున్నామని గుర్తుచేశారు.కార్యక్రమానికి మొదటిరోజున 30 అడ్మిషన్లు వచ్చాయన్నారు. విద్యార్థులకు కావల్సిన సదుపాయాలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రేణుక, సింగిల్విండో కృష్ణారెడ్డి, ప్రధానోపాద్యాయులు మనోహరచారి, కుబేరస్వామి, ఉపాద్యాయులు ఎంపీటీసీలు నాగరాణి, అనసూయ ఉన్నారు.

# 15,16న అరబిందో సొసైటీల తెలంగాణ ప్రాంతీయ సాధనా శిబిరం



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** శ్రీ అరబిందో సొసైటీల తెలంగాణ ప్రాంతీయ సాధనా శిబిరాన్ని ఈ నెల 15, 16 తేదీల్లో కరీంనగర్ పట్టణంలోని ఫిల్మ్ భవన్‌లో నిర్వహించనున్నట్లు చైర్మన్ కోల అన్నారెడ్డి తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, కరీంనగర్, గడ్డిపల్లి, సిద్దిపేట, గడ్కోల్, వేల్పూర్ కేంద్రాలకు చెందిన శ్రీ అరబిందో సొసైటీల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులందరూ ఈ సాధనా శిబిరానికి హాజరవుతున్నారన్నారు. శ్రీ మాత అరవిందుల అపారమైన కృపను పొందడానికి, శ్రీ అరబిందో దర్శనం, పూర్ణయోగం, ధ్యాన మార్గం తదితర విషయాల అవగాహనకు ఈ శిబిరం ఒక లక్ష్య సాధన కేంద్రంగా ఉపయోగపడుతుందన్నారు. జూన్ 15న ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు ప్రారంభ సమావేశం స్థానిక ఫిల్మ్‌భవన్లో ఉంటుందని పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిధిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొంటారని అరబిందో సొసైటీ కరీంనగర్ కేంద్రం చైర్మన్ ఇంజనీర్ అన్నారెడ్డి, సెక్రటరీ ఉప్పల రామేశం, ట్రెజరర్ లక్ష్మి నారాయణ తెలిపారు.